నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# బ్యాడ్మింటన్ క్రీడాకారులను అభినందించిన సభాపతి

**బాన్సువాడ, డిసెంబర్ 20, ప్రభాతవార్త**

కామారెడ్డి కిషన్ గౌడ్ మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో సత్తా చాటిన బాన్సువాడ క్రీడాకారులను మంగళవారం బ్యాడ్మింటన్ క్రీడాకారులను తెలంగాణ శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని ,క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి పట్టణానికి చెందిన కిషన్ గౌడ్ మెమోరియల్ తెలంగాణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో బాన్సువాడ పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయిలో తమ సత్తాను చాటారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన వివిధ క్రీడాకారుల మధ్య ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. ఓపెన్ డబ్బులు పట్టణానికి చెందిన సోహెల్ ,సాయిచరన్‌ల జంట ద్వితీయ స్థానంలో నిలి చారు. 15 సంవత్సరాలలోపు బాలల విభాగంలో ప్రవీష్, సోహన్‌లు



ప్రథమ స్థానంలో నిలిచారు. 15 సంవ త్సరాలలోపు సింగిల్ విభాగంలో ప్రవీష్ విజేతగా నిలిచాడు. వీరిని బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు మధు,రమేష్ లు అభినందించారు. దీంతో యువకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపినట్టు అయింది.

# బీఆర్ఎస్‌లో చేరికలు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జక్కం పోశెట్టి భారతీయ జనతా పార్టీ నుండి ఆర్మూర్ డైనమిక్ ఎమ్మెల్యే పియుసి చైర్మన్ ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్లులో మంగళవారం బిజెపి పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు బిజెపి నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజా నరేందర్, సీనియర్ నాయకులు సుంకరి రవి, మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసమే తెలంగాణ గ్రామీణ బ్యాంక్

## రైతులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

**ప్రభాతవార్త, ఇందల్వాయి**

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సౌజన్యంతో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిజామాబాద్ రీజినల్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గన్నారం బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళ వారం గ్రామ సర్పంచ్ పాశం సత్తేవ్వ నర్సింలు అధ్యక్షతనలో గ్రామ ప్రజలకు ఏంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు బ్యాంకులో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి పథకాలు, రుణాలు,లోన్స్ కొరకు ముఖ్యంగా సామాజిక భద్రతా పథకాలు,జీవన జ్యోతి, భీమ యోజన పథకం,సురక్ష భీమా పథకం,అటల్ పెన్షన్ యోజన పథకం,ఇన్సూరెన్స్ లా పథకాల కోసం మ్యాజిక్ షో



ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ పతిపాక శ్రీనివాస్,బ్యాంక్ సిబ్బంది,ఏంవి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం, మహేష్ మేజిషయన్,రాము డప్పు, గ్రామస్తులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల తీరుపై కేంద్ర బృందం సభ్యుల ఆగ్రహం

## వైద్యులు మండల కేంద్రంలోనే ఉండాలి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులపై కేంద్ర ఆరోగ్య శాఖ బృందం సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కేంద్ర బృంద సభ్యులు ఆస్పత్రిని సందర్శించారు. మొదటగా ఆస్పత్రి ఆవరణలో వైద్య ఆరోగ్య కేంద్ర బృందం సభ్యులు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. కేంద్ర బృంద సభ్యులు వస్తున్నారని ముందే సమాచారం అందుకొని చెట్లు ముళ్లపొదలతో ఉన్న పరిసర ప్రాంతాలను అప్పటి కప్పుడు శుభ్రం చేయడం పట్ల బృంద సభ్యులు పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. వైద్యుల రిజిస్టర్ పట్టికను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందు తున్న వైద్య సేవల పట్ల స్థానికులు కేంద్ర బృంద సభ్యులకు ఫిర్యాదు చేశారు. వైద్యులు సమయపాలన పాటించడం లేదని, స్థానికంగా ఉండాల్సిన వైద్యులు హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుండి తమ ఇష్టానుసారం వస్తున్నారని కేంద్ర బృందానికి వివరించడంతో కేంద్ర బృంద సభ్యులు స్థానిక వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు, సూపర్వైజర్లు మండల కేంద్రంలోని ఉండాలని, సూపర్వైజర్లు కేవలం ఆస్పత్రిలో కూర్చొని ఉండడం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలని, ప్రభుత్వం లక్షలాది రూపాయలు జీతాలు చెల్లిస్తున్న సూపర్వైజర్లు ఆస్పత్రిలోనే తిష్ట వేయకుండా క్షేత్రస్థాయిలో ప్రతిరోజు పర్యటించాలని సూచించారు. ప్రభుత్వం కాయకల్ప కింద నిధులు మంజూరు చేస్తుందని, వాటిని దుర్వినియోగం



చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆస్పత్రి రికార్డులను కేంద్ర బృంద సభ్యులు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిని తనిఖీ చేసిన కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ అను, సునీత ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజమౌళి, సాయి సింధు, దివ్య ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణపాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీపీ





**బాన్సువాడ, డిసెంబర్ 20, ప్రభాతావార్త**

ప్రజా సమస్యల పరిష్కారంలో బాన్సువాడ ఎంపీపీ దొడ్ల నియోజకవర్గ రామిరెడ్డి నిమగ్నమయ్యారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు బాన్సువాడ మండలం, తాడకొల్ గ్రామ శివారు ప్రాంతంలోని ఎర్ర మన్ను కుచ్చ లో కొనసాగుతున్న సర్వే. సర్వేలో భాగంగా బాన్సువాడ ఏంపిపి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి ఎర్ర మన్ను కుచ్చ పరిధిలో సొంత ఇండ్లు లేని వారి గురించి, సొంత స్థలాలు లేని వారి గురించి, ఏరియాలో డ్రైయిన్లు నిర్మాణం గురించి, రోడ్ల నిర్మాణం గురించి స్వతాహగ సర్వే నిర్వహిస్తూ కాలనీ ప్రజలను అడుగుతూ వివరాలను సేకరించడం జరిగింది. బాన్సువాడ చరిత్రలో ఇప్పటివరకు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు స్వయానా మండల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు నిరుపేద లైన్లో తిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకోవడంలో ముందుంటున్న దొడ్ల వెంకటరామిరెడ్డి కి ఆయా కాలనీల ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ఇప్పటికైనా మా జీవితాల్లో వెలుగు వస్తుందన్న నమ్మకంతో బాన్సువాడ పరిసరాల ఆయా కాలనీ, ప్రాంత ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ కుమ్మరి రాజమణి రాజు, సభాపతి వ్యక్తిగత సహాయకులు భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగుల గంగారాం, ఎంపిటిసి ఇందిరా రాజు, బాన్సువాడ మండలం పరిధిలోని గ్రామ పంచాయితీ కార్యదర్శిలు ప్రశాంతి, సాయికుమార్, రఘు, సురేష్, శ్రావణవ, వార్డ్ మెంబర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపీపీ



**బాన్సువాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజనం పరిశీలించిన బాన్సువాడ ఎంపీపీ దొడ్ల నీరజ వెంకట్రామిరెడ్డి మంగళవారం పరిశీలించారు. బాన్సువాడ మండలం పరిధిలోని దుంకుడు మొర్రి తాండా, మొగులాన్ పల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రం, ప్రాథమీక పాఠశాల లను బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న చిన్నారులు బాలింతలు, విద్యార్థిని విద్యార్థులతో ఎంపిపి ముచ్చటించారు. మధ్యాహ్నం భోజనం రుచికరంగా ఉంటున్నయా, సమయాని భోజనం అందిస్తున్నార, గ్రుడ్డు పాలు చిన్నారులకు బాలింతలకు అందిస్తున్నార అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాటశాల తరగతి గదులు, వంట గది, పాటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అంగన్వాడీ కేంద్రం సిబ్బందికి పాటశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సభాపతి వ్యక్తిగత సహాయకులు భగవాన్ రెడ్డి, గ్రామ సర్పంచ్లు, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మర్రిచెట్టు దేవస్థానం వద్ద ఘనంగా చప్పన్ బోగ్

**ముప్కాల్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మర్రిచెట్టు దేవస్థానం వద్ద గల సాయి పారాయణమలో మంగళ వారం ఘనంగా చప్పన్‌బోగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 111 రకాల నైవేద్యాలను బాబాకు నైవేద్యంగా చూపించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో సాయిని కొలిచారు.ప్యారముర్ నుండి వచ్చిన అయ్యప్ప స్వామి భక్తులు తమ భజన పాటలతో అలరించారు.



అలాగే సాయి పారాయణ భక్తుల అందరికీ కమలేశ్వరి నరేందర్ ఆధ్వర్యంలో సాయి భక్తులకు కండువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం గురువారం నిర్వహించే పల్లకి సేవ, శోభాయాత్రలలో భక్తులు ప్రతి ఇంటి నుంచి ఒక మంగళహారతి తీసుకుని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి అధ్యక్షుడు అంజయ్య,సమితి సభ్యులు రామ్ రెడ్డి, సాయి రెడ్డి, పృథ్వీ వల్లభ, మల్లికార్జున్, నార్ల రాజు దయానంద్ బ్రహ్మదండి వెంకటి, వేణు, జక్కుల ప్రవీణ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముస్కు నరసయ్య సెక్రటరీ ఆనంద్ గౌడ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిలేదీక్షలు

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ముందు శిబిరం ఏర్పాటు చేసుకుని, చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ముసుగు గంగా రెడ్డి, న్యాయవాదులు నాయక్, సాయిలు, పి.శంకర్, అజర్ అహ్మద్‌లు రెండో రోజు నిరాహార దీక్ష చేపట్టారు. సీనియర్ న్యాయవాదులు శేఖర్ బోధన్కర్, అర్జున్




రాండర్, హన్మంతరావు లు దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చరిత్ర పరిశోధకులు డాక్టర్ సిద్ధ సాయిరెడ్డి, బీజేపీ నాయకులు డాక్టర్ శివప్ప, సిపిఐ ఎంఎల్ నాయకులు మలేష్, గంగన్న, సుల్తాన్ సాయిలు, పడాల శంకర్, యాదగిరి గౌడ్ లు న్యాయవాదులకు సంఘీభావం తెలుపుతూ, దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పోశెట్టి, ఈశ్వర్, అడ్లూరి శ్రీనివాస్, బానోత్ రమేష్, ముస్తాక్ , ఖాసిం భాషా, మాజీద్, కాంబ్లే అశోక్, జామన్ కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వ్యక్తికి రక్తదానం

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంకు చెందిన పోలీసు అధికారి మాదరి స్వామి( స్వామి బాయ్ బ్లడ్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో స్వామి బాయ్ బ్లడ్ ఫౌండేషన్ నిజామాబాద్ ,కామారెడ్డి, నిర్మల్, జగిత్యాల్, హైదరాబాద్ జిల్లా, ప్రాంతాలలో అతివేగంగా దూసుకెళ్తూ అనేకులకు బ్లడ్ డొనేట్ చేయడం జరుగుతుంది. మంగళవారం రోజు నిజామాబాద్ మనోరమ ప్రైవేట్ హాస్పిటల్ లో నల్లూరు గ్రామానికి చెందిన పి ప్రశాంత్ బ్రెయిన్ సర్జరీ ఉన్నందున బి పాజిటివ్ బ్లడ్ ఆర్ యూనిట్లు అవసరమై ఉన్నందున స్వామి బాయ్ బ్లడ్ ఫౌండేషన్ వాట్సాప్ గ్రూపులో మెసేజ్ పెట్టగానే ముందుకు వచ్చి డొనేట్ చేసిన రమణ, శ్రీనివాస్, లక్ష్మణ్, శంకర్, వినోద్ కుమార్ బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి స్వామి బాయ్ బ్లడ్ డొనేషన్ ఎంతో తోడ్పడుతుంది. స్వామి బాయ్ బ్లడ్ ఫౌండేషన్ నడిపిస్తున్న మాదరి స్వామి కుటుంబ సభ్యులు వారిని అభినందించారు. ఎందరుకు ఈ విధంగా హెల్ప్ చేస్తు



న్నందుకు చాలా ఆనందంగా ఉంది అని స్వామి బై ఫౌండేషన్ అధిపతి అయినటువంటి మాదరి స్వామి తెలియజేశారు ఏ ఒక్కరు బ్లడ్ దొరకక ఇబ్బంది పడొద్దు ఎవరు చనిపోవద్దు అనే సంకల్పంతో ముందుకు కొనసాగిస్తున్న ఈ ఫౌండేషన్ ను పలువురు అభినందించారు.

# డిమాండ్ల పరిష్కారానికి ర్యాలీ, ధర్నా

**బాన్సువాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త**

బాన్సువాడ పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి మంగళ వారం సివిల్ సప్లై హమాలీలు ర్యాలీగా బయలుదేరి స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు .అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు డివిజన్ కన్వీనర్ డిశంకర్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె ఈరోజు ఏడవ రోజుకు చేరింది ఎగుమతి దిగుమతి హమాలి రేటు క్వింటాలుకు 30 రూపాయలకు పెంచాలని, దసరా బోనస్ పదిహేను వేల రూపాయలకు పెంచాలని, స్వీట్ కు 1500 రూపాయలు చెల్లించాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సొంత గోదాములు నిర్మించాలి, హమాలీలకు పని భద్రత కల్పించాలి, మహిళా స్వీపర్లకు నెల జీతం 10000 రూపాయలు చెల్లించాలని హమాలీ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని, రిటైర్డ్ అయిన హమాలీ కార్మికులకు కనీస పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన హమాలి కార్మికునికి10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి, డబుల్ బెడ్



రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి తదితర డిమాండ్లతో ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ స్పందించి వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు ఈ ర్యాలీ ధర్నాలో పిసాయిలు, భూమయ్య, బాలరాజ్, సాయిలు, శివాజీ, ఆర్‌సాయిలు, హనుమాన్లు, లక్ష్మి, పోశవ్వ, జి సాయిలు బాన్సువాడ, పిట్లం, బిచ్కుంద, ఎల్లారెడ్డి ఎం.ఎల్.ఎస్. పాయింట్లు నుండి హమాలీలు తరలివచ్చారు.

# బీడీ కార్మికులందరికీ వెంటనే జీవనభృతి ఇవ్వాలి

**సిరికొండ, ప్రభాతవార్త**

బీడీ కార్మికులకు కటాఫ్ డేట్ తొలగిస్తూ జీవన భృతిని ఇస్తామని 2019 సెప్టెంబర్ 17వ తేదీన, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాన్ని వెంటనే అమలు చేసి జీవన భృతిని బీడీ కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంగం రాష్ట్ర కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడుతూ... బీడీ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు చేతినిండా పని లేకపోవడం వల్ల, ప్రతినెల ఐదు పది రోజులు మాత్రమే, పని రోజులలోపే పని దొరుకుతుందని, దీనికి తోడు వేతనాలు కూడా అతి తక్కువగా ఉన్నాయని, దిన దినం గండంగా కుటుంబం గలపాల్సి వస్తుందని, ఆర్థిక భారంతో కృంగిపోతున్న స్థితి ఈరోజు బీడీ కార్మికులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఒకవైపు ఉత్పత్తి పెంచాలని యాజమాన్యాలతో అనేకసార్లు ఉద్యమం చేసిన, సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ప్రజల నుండి, బీడీ కార్మికుల నుండి టాక్సీ రూపంలో వస్తున్న ఆదాయం నుంచి బీడీ కార్మికులకు కనీస జీవనభృతిని ఇవ్వాలని, బీడీ యూనియన్ల,కార్మికుల ఒత్తిడి,ఆందోళన మేరకు జీవన భృతి ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని అయితే 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ డేట్ ను పెట్టడం వల్ల చాలామంది బీడీ కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. అట్లాగే 2019 తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ కటఫ్ డేట్ తొలగిస్తూ పిఎఫ్ ఉన్న వారందరికీ జీవన భృతి ఇస్తున్నట్టుగా ప్రకటన చేయడం ఆ మేరకు సంతోషాన్ని ఇచ్చిందని, క్యాబినెట్ ప్రకటించి మూడు సంవత్సరాలు గడిచిపోయిన నేటికీ బీడీలు చేసే కార్మికులందరికీ జీవనభృతి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. కెసిఆర్‌కి ఎన్నికలు వచ్చినప్పుడే బీడీ కార్మికులు గుర్తుంటారని దుయ్యబట్టారు.బీడీ కార్మికుల దుస్థితిని, వారి జీవన స్థితిని గుర్తించి ఆర్థికంగా ఆదుకోవలసిన బాధ్యతను




ప్రభుత్వం విస్మరించడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలకు అతి, గతి లేకపోతే మామూలు ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.అందుకని ఇప్పటికైనా బీడీ కార్మికులను ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిప్పకుండా, క్యాబినెట్ నిర్ణయాన్ని అమలు చేసి బీడీ కార్మికులందరికీ జీవన భృతి వచ్చే విధంగా అధికారులను ఆదేశించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, జిల్లా నాయకులు కె రాజేశ్వర్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు బి బాబన్న, ఎం సాయా రెడ్డి, జిఅరవింద్, బికిషోర్, బాల్ రెడ్డి, కట్ట రాములు, జి ఎర్రన్న, స్వరూప, మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో బాలుడి మృతదేహం

**బిచ్కుంద ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం లోని ఎల్లారం తండా గ్రామ అడవుల్లో బాలుడి మృతదేహం కలకలం సృష్టిస్తోంది. ఎల్లారం అడవుల్లో చౌహాన్ యువరాజ్ (14) మృతదేహం లభ్యమైంది. అయితే 45 రోజుల క్రితం తండ్రి శేషారావు తన కొడుకు కనిపించడంలేదని బిచ్కుంద పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇక మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు





గాలింపు చర్యలు చేపట్టగా , మంగళవారం ఉదయం 11 గంటలలకు అడవిలో విగత జీవుడై కనిపించాడు. అయితే బాలుడు ఎలా చనిపోయాడు అనేదానిపై సంధిగ్ధత నెలకొంది. ఇక పోలీసులు అనుమానస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కొడుకు అడవుల్లో శవమై కనిపించడంతో ఆ తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# మైనార్టీలకు సబ్సిడీ రుణాలు మంజూరు

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 20. ప్రభాతవార్త**

మైనార్టీ కార్పొరేషన్ 2022 2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని ముస్లిమ్స్, సబ్సిడీతో కూడిన ఆర్థిక సాయం అందిస్తుందని జిల్లా మైనార్టీ కార్పొరేషన్ ఒక ప్రకటన తెలిపారు. వ్యాపార యూనిట్లు, చిన్న యూనిట్లు, వివిధ వ్యాపారుల ఏర్పాటుకు అర్హులైన లబ్ధిదారులు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవటానికి తేదీ 5 జనవరి 2023 కాబట్టి తేదీలోపు దరఖాస్తు చేసుకోగలరు. మండల ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

# కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసిన చెరుకు రైతు నాయకులు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణం చెందిన కోటపాటి నరసింహనాయుడు మాట్లాడుతూ 9దేశంలోని చెరుకు రైతుల సమస్యలు పరిష్కారానికై దక్షిణాది రాష్ట్రాల రైతు నాయకులు బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ లీడర్ ఎంపీ నామ నాగేశ్వరరావు నాయకత్వంతో నిన్నటి రోజున కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమార్ ను కలిసి చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించి పరిష్కరించాల్సిందిగా కోరారు. ప్రధానంగా చెరుకు రికవరీ గతంలో 8.5% గా ఉండేది ఇటీవల దానిని 10.25% గా నిర్ణయించడం వలన రైతులు ప్రతి టన్నుకు వేలాది రూపాయలు నష్టపోతున్నరు. కాబట్టి గతంలో ఉన్నటువంటి 8.5% గా తిరిగి నిర్ణయించాల్సిందిగా కోరారు నామ తో పాటు నామ గణేష్ మూర్తి (తమిళనాడు ఎంపీ) పాల్గొని దేశ వ్యాప్తంగా ఒకే ధర నిర్ణయించి రికవరీ పద్ధతిలో కాకుండా ప్రతి టన్నుకు ధర నిర్ణయించి రైతుల నుండి కొనుగోలు చేయాలని కోరారు. రైతు నాయకుల బృందాన్ని ఢిల్లీ వరకు రప్పించి కేంద్ర మంత్రుల దృష్టికి తేవడంలో దక్షిణా భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడు, ప్రధాన కార్యదర్శి పీకే దైవ శిగామని, సభ్యులు నల్లమల్ల



వెంకటేశ్వర్ రావులు ప్రధాన పాత్ర పోషించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు నామ నాగేశ్వరరావు, గణేష్ మూర్తి , సుమలత అంబరిష్ (కర్ణాటక) మా%శీ%ధ్య ఎంపీ, కురుబురు శాంతా కుమార్, ( చెరుకు రైతుల నాయకుడు ) కే యం. రామా గౌండర్, కె. బాల సుబ్రహ్మణ్యం, స్వస్తి సిర (ఒడిస్సా)లు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

**నందిపేట ప్రభాతవార్త:**

నందిపేట మండలంలోని బజార్ కొత్తూరు గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డిడిఏ అగ్రికల్చర్ ఆఫీసర్ నర్సింగ్ దాస్ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు మొగ్గు చూపాలని ఎకరానికి 50 మొక్కలకు వెయ్యి రూపాయల డిడి తీయవలసి ఉంటుందని 10 నుంచి 15 వేల పెట్టుబడితో ఒక ఎగరానికి అధికరణలు దిగుబడి మరియు ఒక లక్ష ఆదాయాన్ని రైతులు పొందవచ్చు అని వివరించారు ఈ సమావేశంలో ఆయిల్ ఫామ్ సాగు యొక్క ప్రాముఖ్యతను గురించి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాల గురించి సబ్సిడీ గురించి ఆయిల్ ఫామ్ సాగు నిర్వహణ ఖర్చు ఎకరాకి రూపాయలు 4200 4 సంవత్సరాల వరకు ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలో జమ చేస్తుందని డ్రిప్పు సేద్యం ద్వారా నీరు అందించుటకు 80 నుండి 100% వరకు రైతులు కేటగిరీనుసరించి ఇవ్వడం జరుగుతుందని వివరించడం జరిగింది రైతులందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ సాగుపై శ్రద్ధ చూపాలని అధిక లాభాలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో



మండల వ్యవసాయ అధికారిని జోష్ణ భవాని మండల అగ్రికల్చర్ అధికారి రోహిత్ వ్యవసాయ విస్తరణ అధికారి అబ్దుల్ సర్పంచ్ సంద పోసాని బాపురాజ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అడిషనల్ పీపీగా సమ్మయ్య

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**



బోధన్ కోర్టు సముదాయ భవనంలోని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి (సబ్ కోర్టు)లో తనను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమిస్తూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు కాపీని మంగళవారం బోధ న్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని న్యాయవాది పల్నాటి సమ్మయ్య తెలిపారు. బోధన్ మండలం బెల్లాల్ గ్రామానికి చెందిన సమ్మయ్య ఎల్.ఎల్.బి పడాల రామిరెడ్డి న్యాయ కళాశాలలో, ఎల్ఎల్ఎం ఉస్మానియా యూనివర్సిటీలో, న్యాయ శాస్త్రంలో పి.హెచ్.డిని తెలంగాణ విశ్వ విద్యాలయం నుండి పూర్తి చేసి 2009 సం. నుండి బోధన్ కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వర్తిన్నారు. ఈ సందర్భంగా ఉత్తర్వులు అందుకున్న ఏపీపీ సమ్మయ్య ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

అన్ని వర్గాల సంక్షేమమే బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్యమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీపీ గాల్ రెడ్డి లు సూచించారు. మంగళవారం స్థానిక విజయ డైరీ కేంద్రం వద్ద క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్టియన్ సోదరులకు ప్రభుత్వం అందిస్తున్న దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కుల మతాలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలు తమ తమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని ఉద్దేశంతో దుస్తులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భగవంతు రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ రామచంద్రం, ఉప సర్పంచ్ బోడ నరేష్, మాజీ సర్పంచ్ నాగభూషణం గౌడ్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఉప్పల బాబు, క్రిస్టియన్ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థిని అభినందించిన కోనాపూర్ సర్పంచ్




**బాన్సువాడ డిసెంబర్ 20 ప్రభావార్త**

విద్యార్థిని అభినందించిన కొనపూర్ గ్రామ సర్పంచ్ వెంకటరమణ ఆయన మాట్లాడుతూ 32 వ జూనియర్ స్టేట్ లెవల్ కబడ్డి పోటీలు రాష్ట్రస్థాయిలో మంచిర్యాలలో 16 నుండి 19 వరకు నిర్వహించడం జరిగింది. కోనాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలకు చెందిన %ఎ%. మహేష్. పదవ తరగతి. కామారెడ్డి జిల్లా తరపున పాల్గొని అడడం జరిగింది. రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలలో పాల్గొన్నందుకు గ్రామ వెంకట రమణ రావు దేష్ముఖ్, హెడ్ మాస్టర్ నరసింహ చారి, చెర్మేన్. ఈశ్వర్ గౌడ్, ఉపాధ్యాయులు అంజయ్య దుర్గా ప్రసాద్ రావు ప్రేమ్, విజయ లక్ష్మి, పుష్పలత, సౌజన్య, అఫ్రోజ్ రాజు, ప్రసాద్, చెంధర్, వీరేశం, పాఠశాల తరుపున గ్రామము తరుపున విద్యార్థికి శాలువతో సత్కరించి అభినందించడం జరిగింది.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**బిచ్కుంద ప్రభాతవార్త**



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో నూతనంగా ఆర్ జి ఎస్ ఏ 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనమును జుక్కల్ శాసన సభ్యులు హను మంతు షిండే మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ అశోక్ పటేల్, గ్రామ సర్పంచ్ గంగారెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున పటేల్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాజు శ్రీహరి, తెరాస అధ్యక్షులు వెంకటరావు దేశాయి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సాయిలు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సిద్ధిరాం పటేల్, బిచ్కుంద సొసైటీ వైస్ చైర్మన్ యాదవ్, మాజీ జెడ్పిటిసి సాయిరాం, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు సాయవ్వ, పెద్ద కొడబల్ సొసైటీ వైస్ చైర్మన్ సంగారెడ్డి, పుల్కల్ సొసైటీ చైర్మన్ రామ్ రెడ్డి, పలుగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సీతారాంపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, తెరాస శ్రేణులు, ప్రజలు ఉన్నారు.

## నూతన వ్యవసాయ సహకార సంఘ భవన పరిశీలన



**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనాన్ని పరిశీలిస్తున్న గాంధారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎన్.డి.సి.సి.బి మరియు ఐ.డి.సి.ఎం.ఎస్ డైరెక్టర్ పెద్దబూరి సాయికుమార్, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ బస్సీ ఉదల్ సింగ్, డైరెక్టర్లు, గాండ్ల లక్ష్మణ్, రోడ్డ అశోక్ రెడ్డి, ఆర్ల శివాజీ రావు, గొల్ల హర్జయ్య, పయ్యల జనార్ధన్ గౌడ్, గోవింద్ గణపతి రావు, రాథోడ్ నెహ్రూ,మరియు సొసైటీ సీఈవో మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన జిల్లా పరిషత్ ఉన్నత అధికారి



**మాక్లూర్ ప్రభాతవార్త**

మాక్లూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ రికార్డులను అకస్మితంగా తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సిఈ ఓ గోవింద్ నాయక్ డ్రైనేజీ, తాగునీరు, మొక్కల నర్సరీలను తనిఖీ చేసి గ్రామంలో ఉన్న టాక్స్ పన్నుల వివరాలను పర్మిషన్లను పంచాయతీ సెక్రెటరీకి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోఎండిఓ క్రాంతి, గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## లయన్ బస్వేశ్వర్ రావును సన్మానించిన ప్రతినిధులు



**బోధన్,డిసెంబర్20 ప్రభాతవార్త :**

లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు లయన్ బస్వేశ్వర్ రావు ను ఘనంగా సన్మానించారు. సామాజిక సేవకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్న లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు లయన్ బస్వేశ్వర్ రావు ను ఓల్డ్ ఏజ్ హోమ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సూర బత్తిని శ్రీనివాస్ రావు, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆది నారాయణ రెడ్డి, తూము వెంకటేశ్వర రెడ్డి లు మంగళవారం కంటి ఆసుపత్రిలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సు

**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్20 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన సదస్సు ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనవరి 18 నుండి సుమారు వంద రోజులపాటు మండలంలో నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం పై మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. కంటి వెలుగులో భాగంగా మండలంలో సుమారు 30 వేల మందికి పైగా పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు అంగన్వాడీ కార్యకర్తలకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమోదిత, సూపరెంట్ శ్రీనివాస్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు రవీందర్, శ్రావణ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, పంచాయతీ కార్యదర్శులు ,ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్త తదితరులు ఉన్నారు.



## బాలికలు హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 20 :**

బాలికలు వారి హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఐ సి పి ఎస్ అధికారి బాబురావు లు అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక విద్యాలయంలో మంగళవారం బాలికల హక్కులపై మరియు వారి రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ మరియు ఐసిపిఎస్ లా ఆధ్వర్యంలో సూపర్వైజర్ ప్రమీల రాణి సమక్షంలో నిర్వహించారు. బాల్య వివాహాలను నిరోధించాలని, లైంగిక దాడులు, అక్రమ రవాణా, సేఫ్ టచ్, బాలికల హక్కుల యొక్క వాటిపై వారికి అవగాహన కల్పించారు. బాలికలు వారి రక్షణ కొరకు ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపాల్ శ్యామల, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు రవీందర్ ,శ్రావణ్, హెడ్ పోలీస్ శృతి, ఎఫ్ సి పోలీస్ సునీత, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు ఉన్నారు.

## బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాల లక్ష్యం చేరాలి



**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 20 :**

బ్యాంకు లింకేజీ రుణాలు శ్రీనిధి రుణాలను యొక్క లక్ష్యాన్ని పూర్తి చేయాలని మార్కెటింగ్ డిపిఎం సాయిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బ్యాంకు లింకేజీ రుణాలను మరియు శ్రీనిధి రుణాలను మహిళా సంఘాలకు అందించి ఇచ్చినటువంటి పూర్తి టార్గెట్ ను చేయాలని ఆయన ఆదేశించారు. న్యూ ఎంటర్ప్రైజెస్ కింద రెండు నుండి మూడు లక్షల వరకు లోను తీసుకోవచ్చని ఆయన సూచించారు. మధ్యాహ్నం భోజనాన్ని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించాలని అధికారులు సూచించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో మండల తాసిల్దార్ రామచందర్, ఎంపీడీవో శంకర్, ఏపీఎం చిన్నయ్య, సీసీలు, మహిళా సమైక్య సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం దక్కడమే బిఎస్పి అంతిమ లక్ష్యం

### బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బట్టంకి బాలరాజు




**బిచ్కుంద ప్రభాతవార్త**

తెలంగాణలో అధిక శాతం ఉన్న బహుజనులకు రాజ్యాధికారం దక్కేలా ఐక్యంగా ముందుకెళ్లాలని బహుజన వాలంటరీ ఫోర్స్ రాష్ట్ర కన్వీనర్ రాకేష్ అన్నారు.బహుజన సమాజ్ పార్టీ జుక్కల్ అసెంబ్లీ అధ్యక్షులు ఇబత్ వార్ తుకారం ఆధ్వర్యంలో బిచ్కుంద మండల కేంద్రం మార్కెట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బట్టెంకి బాల్ రాజు, జిల్లా ఇంచార్జి గుల్లని సాయిలు, జిల్లా కోశాధికారి హరిలాల్ నాయక్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రోహిదాస్,బిట్ సెల్ ఇంచార్జి ఆర్. బాబు, కామారెడ్డి అసెంబ్లీ కార్యదర్శి బట్ట రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## పంజాబ్ సీఎంను కలిసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పంజాబ్ సీఎం ను కలిసిన జిల్లా అధ్యక్షుడు చైర్మన్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేశ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే ఉద్దేశంతో బీ ఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ భవిష్యత్తు కార్య చరణ పై చర్చించడానికి మంగళవారం నాడు హైదరాబాదులోని ప్రగతిభవన్లో పంజాబ్ ముఖ్యమంత్రి భగవత్ సింగ్ కలవడం జరిగింది.

## క్రైస్తవుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

### క్రిస్మస్ పండగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాజిరెడ్డి



**ప్రభాతవార్త, జక్రాన్‌పల్లి:**

డిచ్పల్లి మండలంలోని కేఎన్ఆర్ గార్డెన్లో జక్రాన్ పల్లి మండలానికి చెందిన క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ పండగ సందర్భంగా మంగళవారం దుస్తులు పంపిణీ చేసిన రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా క్రైస్తవులతోపాటు అన్ని వర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. క్రిస్టియన్ల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారు, రెండు రోజుల సెలవులు కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు క్రిస్టియన్లను, మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకొనే వారు తప్ప వాళ్ల సంక్షేమం కోసం కృషి చేయలేదని విమర్శించారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయినా తర్వాత మైనార్టీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ సాంబారి మోహన్, ఎంపీపీ కుంచల విమల రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్, క్రైస్తవ సోదరులు, పాస్టర్లు, పాల్గొన్నారు.

## విద్యార్థి శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారా..?



**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

విద్యార్థి శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారా అని బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ ను బీజేపీ నాయకులు ప్రశ్నించారు. మంగళవారం పట్టణంలోని బిజెపి నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, మండల అధ్యక్షులు పోశెట్టి, సీనియర్ నాయకులు మేక సంతోష్, లచ్చప్ప లు మాట్లాడుతూ ఎమ్మెల్యే షకీల్ హితంగా మాట్లాడాలని, మాట్లాడే భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవాచేశారు. శ్రీకాంత్ మృతి చెంది ఇన్ని రోజులు కావస్తున్న కుటుంబీకులను ఇప్పటివరకు పరా మర్శిం శించకుండా, బీజేపీ నాయకులను విమర్శించడం ఏంటని మండి పడ్డారు. మానవత్వంతో శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా ఉంటానని ఎండల లక్ష్మీనారాయణ వస్తే మీరు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. తొందరలోనే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు బిజెపి పార్టీలోకి రాబోతున్నారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి తెలంగాణ ప్రజల కోసం ఎమ్మెల్యే పదవిని కూడా లెక్కచేయకుండా రాజీనామా చేసి, తిరిగి గెలిచిన ఘనత ఎండల కే దక్కిందని అన్నారు. బోధన్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం రాజీనామా చేసి మాట్లాడాలని హితవుపలికారు. రాబోయే రోజులలో బోధన్ ప్రజలు గద్దె దించడం ఖాయమన్నారు. శివాజీ విగ్రహ సంఘటనను అడ్డుపెట్టుకొని చేసిన రాజకీయం బోధన్ ప్రజలు మర్చిపోలేదని గుర్తు చేశారు. బీజేపీ నాయకులపై విమర్శలు మానుకోవాలని, లేకుంటే యువత అడ్డుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్, వాసు, ఎంపిటీసి రాజన్న, బిసి మోర్చా అధ్యక్షులు గుంత గంగాధర్, ముత్యాల హరికృష్ణ, గంగుల శ్రీకాంత్ తదితరులున్నారు.

## మహిళ దారుణ హత్య

**బోధన్ రూరల్, ప్రభాతవార్త :**



బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామంలో కటిక గంగామణి(50) అనే మహిళ దారుణ హత్యకు గురి కావడం జరిగింది. సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆమె గొంతు నులిమి హత్య చేసి మెడలో, చెవికి ఉన్న బంగారాన్ని అపహరించుకుపోయినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డాగ్ స్కాడ్, ఫింగర్ ప్రింట్స్ సేకరించి, దర్యాప్తు ముమ్మరం చేశారు. బోధన్ ఎసిపి కిరణ్ కుమార్, సిసిఎస్ సిఐ రాజశేఖర్, రూరల్ సిఐ శ్రీనివాస్ రాజ్ లు మృతికి గల వివరాలు సేకరించారు. పోలీసులు శవ పంచనామా నిర్వహించి, పోస్ట్ మార్టం నిమిత్తం బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అల్లుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రూరల్ ఎస్ఐ సందీప్, పోలీస్ సిబ్బంది వున్నారు.

# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండలంలో కేంద్రంలో పోలీస్ స్టేషన్లో నిందితుడు. కేతావత్ రవి %వి%/ రామచందర్ వయసు 31 కులం లంబడి వృత్తి వ్యవసాయం గ్రామం లింగంపల్లి తాండ నస్రుల్లాబాద్ మండలము బొమ్మందేపల్లి చౌరస్తా దగ్గర ఎస్సై రంజిత్ రెడ్డి వానాలు తనిఖీ చేస్తుండగా అతని పట్టుకొని విచారిస్తుండగా కేతావత్ రవి %వి%/ రామచందర్క టూ విల్లర్ వెహికల్ నెంబర్ ఏపీ 25 %ు%.6255. నెమలి సాయిబాబా మందిర్ దగ్గర దొంగలించినటు తెలిపాడు అంతేకాకుండా హైదరాబాదుకు కూలీ పని కోసం వెళ్లి అక్కడ నుండి కూడా సిడి డీలక్స్ బైకును తీసుకువచ్చినట్లు. పోలీసులకు మియాపూర్ నుండి తీసుకొని వచ్చినట్లు తెలిపాడు. అతని దగ్గర ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో ఇష్టం వచ్చిన రేట్లకు బైకులను అమ్ముకొని డబ్బులను తీసుకుంటూ విలాసాలకు వృధాగా ఖర్చు పెడుతూ దొంగతనమే తన జీవన వృత్తిగా మలుచుకొని దొంగతనాలకు. పాల్పడుతున్నాడని. పోలీసులకు వెల్లడించాడు దీనిపై సీఐ మురళి నసురుల్లాబాద్ ఎస్సై రంజిత్ రెడ్డి పోలీస్ సిబ్బంది కలిసి అతనిపై కేసు పెట్టి రిమాండ్కు



పంపారు కార్యక్రమంలో సీఐ మురళి ఎస్సై రంజిత్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలి

- తెలంగాణ లో భవిషత్తు బీజేపిదే
- కలిసి కట్టుగా పని చేసి జిల్లాలోని 4 నియోజకవర్గాలను కైవసం చేసుకోవాలి
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రిమెందర్ రెడ్డి

**కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 20**

బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జిల్లా అధ్యక్షురాలు అరుణా తార అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రెమెందర్ రెడ్డి మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలనీ పార్టీకి ఆయువు పట్టు బూత్ స్థాయి కార్యకర్తలే అని, వారు ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కోసం పని చేయాలని అన్నారు. తెలంగాణలో ప్రజలు అధికార బిఆర్ఎస్తో విసిగి పోయారని అం




దరూ బీజేపీ వైపు చూస్తున్నారని, భవిషత్తు బీజేపిదేనని అన్నారు. కావున జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పని చేసి జిల్లాలోని 4 నియోజకవర్గాలను కైవసం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. కేంద్ర పార్టీ తెలంగాణ పై ప్రత్యేక దృష్టి పెట్టింది రాబోయే రోజుల్లో జిల్లాలో కేంద్ర, రాష్ట్ర నాయకులు పర్యటించే అవకాశం ఉంది కావున అందరూ పార్టీకి సమయం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ శ్యామల

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 20 (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండల పరిధిలో మంగళవారం రోజున దుర్కా గ్రామ శివారులో సోమేశ్వర్ ఆలయం నుంచి ఊరు చెరువు కట్ట చివరి వరకు సిసి రోడ్లను ప్రారంభించారు. రోడ్డు పనులను నాణ్యంతో చేపట్టాలని .మండల కో ఆప్షన్ వాజిద్ ముస్తాబ్ అన్నారు. సిసి రోడ్లను పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని నాలుగు కాలంలపాటు ఉండేలా చేపట్టాలని సూచించారు. దుర్కా గ్రామంలో మజీద్ గల్లిలో వాటర్ ప్రాబ్లం వలన కొత్తగా బోరు వేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల శ్రీనివాస్ ,సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ ,మండల కో .ఆప్షన్ వాజిత్ ముస్తాఫ్ ,మాజీ జడ్పిటిసి కిషోర్ యాదవ్ . ఎంపీటీసీ కుమ్మరి నారాయణ ,ఉపసర్పంచ్ ఖదీర్, గ్రామ అన్ని కుల సంఘాలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గంప గోవర్ధన్, షబ్బీర్ ఆలీ తమ వైఖరి తెలియజేయాలి

- రైతు ఐక్యచరణ కమిటీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దగ్ధం
- మాస్టర్ ప్లాన్తో మేము నష్టపోతున్నాం
- రైతు ఐక్య కార్యాచరణ కమిటీ, రైతులు



**కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 20**

మాస్టర్ ప్లాన్ వల్ల నష్టపోతున్న రైతులు, రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో తమ వైఖరి తెలియజేయాలి అని గంప గోవర్ధన్, షబ్బీర్ ఆలీ ల దిష్టిబొమ్మల తో శవయాత్ర నిర్వహించి, నిజాం సాగర్ చౌరస్తా లో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కామారెడ్డి కొత్త మాస్టర్ ప్లాన్ వల్ల పట్టనంలోని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గత 10 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నాము అని, అయినప్పటికీ ప్రభుత్వం నుండి, ప్రతిపక్ష నాయకుల నుండి ఎలాంటి స్పందన రావడం లేదునీ మంగళవారం రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక



ఎమ్మెల్యే గంప గోవర్ధన్, మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ ల దిష్టి బొమ్మను సి ఎస్ ఐ నుండి నిజాం సాగర్ చౌరస్తా వరకు శవ యాత్ర నిర్వహించి అనంతరం అంత్యక్రియలు నిర్వహించరు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 10 రోజుల నుండి మాస్టర్ ప్లాన్ వల్ల తీవ్రంగా నష్టపోతున్న రైతులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ స్థానిక ఎమ్మెల్యే గంప, మాజీ ప్రతిపక్ష నేత షబ్బీర్ ల స్పందన కరువయ్యింది అని అన్నారు. వారి అవసరాల కోసం, రియాల్టర్ ల కోసం రైతుల భూముల్లో నుండి 100 ఫీట్లు రోడ్డు ప్రపోజ్ చేసినట్టు ఆరోపించిన కూడా మౌనం ఎందుకు అని, రెండు పంటలు పండే పచ్చని పంట భూములను ఇండస్ట్రియల్ జోన్ గా మార్చడానికి యెవరు హక్కు ఇచ్చారని ప్రశ్నించారు. రద్దీ పెరుగుతున్న పట్టణం లోని రోడ్లను 100 ఫీట్లు నుండి 80 కి, 80 నుండి 60 కి, ఎవరి అవసరం కోసం తగ్గించారని, కొన్ని చోట్ల రోడ్లు ఎలా మాయం అయ్యాయని ప్రశ్నించారు. ఇకనైనా వారు స్పందించి రైతు ఉద్యమానికి మద్దతు పలికి భవిషత్తు లో చేసే ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఎవరు వచ్చినా రాకపోయినా రైతుల ఉద్యమ ఆగదు అని అన్నారు. అధికారులు మాస్టర్ ప్లాన్ లో సమూల మార్పులు చేసి రైతుల పక్షాన నిలవాలని అభ్యర్థించారు.

# పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

**ఆర్మూర్ ప్రతినిధి ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫీజు బకాయిలు స్కాలర్ షిప్ ల విడుదలకై కామారెడ్డి లో కదం తొక్కిన విద్యార్థి లోకం బిడిఎస్ఎఫ్ ఎన్ ఎస్ యుఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు విద్యార్థి సంఘాలకు మద్దతుగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ సిపియూఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి కట్ల భూమన్న జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా బిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ ఎన్ ఆజాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి విద్యార్థులపై టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నశించాలి దేశ భవిష్యత్తు మార్చే విద్యార్థులను పట్టించుకోకపోవడం సిగ్గు సిగ్గు కమిషన్ కాంటాక్టకు వేల కోట్లు విద్యార్థుల చదువులకు ముండి చేతుల పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తూ ప్రభుత్వ కుట్రను వ్యతిరేకిస్తూ విద్యార్థులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి ఖబర్దార్ ఖబర్దార్ పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ ఎన్ ఆజాద్ ,ఎన్




ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరన్ సందీప్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముధం అరుణ్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ బిడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి నరేందర్ కె ప్రవీణ్ ఉపాధ్యక్షులు భాస్కర్ కార్యదర్శి సుదర్శన్ ,కిషోర్ గైని శ్రీకాంత్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ అమలు కాకుండా చూడాలి

## చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిన కోరిన షబ్బీర్ అలీ

**కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 20**

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం వడ్లూరు ఇలిచిపూర్ గ్రామాల్లో మాస్టర్ ప్లాన్ లో ఇండస్ట్రియల్ జోన్ గ్రీన్ జోన్ లో భూములు పోతున్న నిర్వాసితులు మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ ని కలిసి వినతి పత్రం అందించగా షబ్బీర్ అలీ వెంటనే స్పందించి . అరవింద్ కుమార్ ఐ ఎ యస్ చీఫ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తెలంగాణ ప్రభుత్వం తో మాట్లాడి ఆ మాస్టర్ ప్లాన్ అమలు కాకుండా చూడాలని కోరారు. దీనితో అరవింద్ కుమార్ స్పందిస్తూ మీరు దరఖాస్తు పంపివ్వండి తప్పకుండా ఆపేస్తామని తెలిపారాని, మళ్ళీ సర్వే చేయించి అందరికీ ఆమోదయోగ్యమైన ప్లాన్ ను రూపొందిస్తామని తెలిపాగా దీనితో వెంటనే షబ్బీర్ అలీ తన పర్సనల్ సెక్రటరీ ద్వారా అరవింద్ కుమార్ కు వినతిపత్రం పంపించారు. రైతులకు మద్దతుగా మాట్లాడుతూ ఎట్టి



పరిస్థితుల్లోనూ రైతుల భూములు పోకుండా నేను ముందు నుండి పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలను మభ్యపెట్టి ప్రజల సెంటిమెంట్ను ఆసరాగా తీసుకొని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసేవారి వెంబట తిరిగి రైతులు తమ సమయాన్ని తమ డబ్బులను వృధా చేసుకోవద్దని వారికి అండగా నేనుంటానని అన్నారు.

# షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి





**ప్రభాతవార్త రుద్రూర్**

మంగళవారం రుద్రూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఐదు గురు లబ్ధిదారులకు శాదిముభారక్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు జడ్పీటీసీ లతో కలిసి పోచారం సురేందర్ రెడ్డి పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు రుద్రూర్ మండలానికి 914 మందికి షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించామని పేద ప్రజలకు మేన మామల సీఎం కెసిఆర్ ఈ పథకానికి రూపకల్పన చేయడం జరిగిందని తెలంగాణ సాధించుకున్న తరువాత రాష్టం లో ఎన్నో సంక్షేమ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటే అది కెసిఆర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వం కారణంగా నే జరుగుతున్నాయని అన్నారు రాష్టం సిద్ధించాక ఎన్నో సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను మారుముల ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అందిస్తూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని భరోసా కలిపిస్తున్నామని పేర్కొన్నారు. మరియు 10లక్షలతో గౌడ సంగ భవనానికి భూమిపూజ, 10లక్షల రూపాయలతో పి.ఎచ్. సి.నూతన భవన నిర్మానము భూమి పూజ, 15లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరమ్మత్తులు మరియు అదనపు సదుపాయాల కొరకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారాం, వైస్ ఎంపీపీ నాట్కరి సాయిలు, మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీర్, మండల పార్టీ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, మాజీ పిఏసీఎస్ చైర్మన్ పత్తి రాము, మండల కో అప్షన్ సభ్యులు షేక్ మస్తాన్, రుద్రూర్ ఉప సర్పంచ్ ఆసియా కౌసర్ కలీమ్, వార్డ్ సభ్యులు కన్నె రమేష్, గులాబ్, నాగభూషణం, బి అర్ ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ లాల్ మొహమ్మద్,ఎస్ సి సెల్ అధ్యక్షులు కిషోర్, అంజయ్య రుద్రూర్ తెరాస నాయకులు లబ్ధిదారులు పార్టీ కార్యకర్త నాయకులు పాల్గొన్నారు.

# 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్





**కామారెడ్డి ప్రభాతవార్త డిసెంబర్ 20**

కామారెడ్డి మండలం దేవునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో 50 పడకల క్రిటికల్ కేర్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేయు స్థలాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. రూ.23.75 కోట్ల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. బుధవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంత్రి హరీష్ రావు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ,ఆరోగ్య అధికారి లక్ష్మణ్ సింగ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

# వైఎస్ఆర్టీపీ రాష్ట్ర ప్రతినిధి జన్మదిన వేడుకలు

**బోధన్,డిసెంబర్20 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యవతి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సత్యవతి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుస్సాపూర్ శంకర్, గౌతమ్ ప్రసాద్, మండల,పట్టణ అధ్యక్షులు జగన్ గౌడ్, యూనూస్ తదితరులు పాల్గొన్నారు.



# కజీవీల్తో రోడ్లపై నడిపితే చర్యలు

**ప్రభాతవార్త రుద్రూర్**

మన దేశ ప్రభుత్వాలు ప్రజల సౌకర్యార్థం పట్టణాలకు పల్లెలకు కలిసే విధంగా ఎంతో ఖర్చు చేస్తూ బ్రహ్మాండమైన రోడ్లను వేస్తున్నారు. దీనివల్ల మనకు ప్రయాణ సౌకర్యాలు ఎంతో సులువుగా సాగుతున్నాయి. ఈ రోడ్లను బాగుంచుకోవడం ప్రజలందరి బాధ్యత కానీ కొంతమంది ప్రజలు కేజీ వీల్స్ వేసుకొని రోడ్లపై నడిపిస్తూ రోడ్లను నాశనం చేస్తున్నారు. దీనివల్ల ప్రజా ధనము వృధా కావడమే కాకుండా రోడ్లపైన వెళ్లే వారికి ప్రమాదాలు సంభవించి విలువైన ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారు. అదేవిధంగా కుటుంబాలు వీదీపాలు అవుతున్నాయి. వీటన్నిటిని ప్రజలు దృష్టిలో ఉంచుకొని ప్రజల ధనమును వృధా కాకుండా అదేవిధంగా ప్రమాదాలు సంభవించకుండా ఉండడానికి కేజీ వీల్స్ తో రోడ్లపై నడపరాదని పోలీస్ శాఖ వారు విజ్ఞప్తిచేస్తున్నారు. ఎవరైనా పోలీస్ శాఖ వారి నిబంధనలు పాటించకుండా కేజీ వీల్స్ తో రోడ్లపై నడిపిన చో శాఖాపరమైన చర్యలు తీసుకోబడునని బండ్లను సైతం సీజ్ చేయబడుతాయని రుద్రూర్ మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవిందర్ తెలియజెశారు.

## బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

**మాక్లూర్ ప్రభాతవార్త**

మండలంలోని సింగంపల్లి గ్రామ ఎంపీటీసీ భర్త తెరాస కార్యకర్త నారాయణ కు పేరాసిస్ రావడంతో ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారికీ ధైర్యం చెబుతూ చికిత్స కోసం ఎమ్మెల్యే సొంత నిధుల నుండి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని వారి కుటుంబ సభ్యులకు ధర్యం చెప్పి భరోసా కల్పించారు.తెలంగాణ ప్రభుత్వం కార్యకర్తలకు అండగా ఉంటామని పియుసి చైర్మన్, జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బడుగు సత్యం, ఎంపీపీ మస్తా ప్రభాకర్, మండల పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ మండలం( పెర్కిట్ )కొటార్మూర్ గ్రామంలో జిల్లా అధ్యక్షుడు పియుసి చైర్మన్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఐదవ వార్డులో కౌన్సిలర్ బండారి ప్రసాద్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ చెక్కులు తీగల లింభాగౌడ్ కు 10,000/-, వడ్డెర అల్లెపు నరసయ్యకు 44,000/- మంజూరు అయినందున వారికి అందజేయడం జరిగింది. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు సీఎం కేసీఆర్ , ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి హయాంలో అభివృద్ధి లో ముందుకు సాగుతున్నామని తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీపీ

**బాన్సువాడ రూరల్ ప్రభాతవార్త**

అంగన్వాడి కేంద్రాన్ని సోమవారం బాన్సువాడ ఎంపీపీ దొడ్ల నీరజ వెంకటరామిరెడ్డి తనిఖీ చేశారు. బాన్సువాడ మండలం, తాడకొల్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాజారామ్ దుబ్బ ఏరియా లోని అంగన్వాడీ కేంద్రం ను బాన్సువాడ ఏంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి , జెడ్పీటీసీ శ్రీమతి పద్మా గోపాల్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం కు వచ్చే బాలింతలను, చిన్న పిల్లలను అడిగి భోజనం వసతి సదుపాయల గురించి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ శ్రీమతి కుమ్మరి రాజమణి రాజు , మాజీ సర్పంచ్ గంగుల గంగారాం , ఎంపిటిసి శ్రీమతి ఇందిరా రాజు , గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రశాంతి, వార్డ్ మెంబర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.